


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
జూన్ 25, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

# ‘ఎస్ఐఆర్’పై సీఎం రేవంత్ ఫోకస్..

## నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్!



- ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ హెచ్చరిక
- నిర్లక్ష్యం చేస్తే ఇన్‌చార్జిల మార్పు తప్పదని స్పష్టం
- పది రోజుల పాటు నేతల పనితీరుపై నిఘా
- గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచన
- పేదల ఓటు హక్కులను కాపాడాలని పిలుపు

హైదరాబాద్ :ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలక అంశంగా పరిగణి స్తోంది. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రద ర్శించే నేతలపై కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను అమలు చేయ డంలో విఫలమైతే నియోజకవర్గ ఇన్‌చా ర్జిలను మార్చేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. బుధవారం పార్టీ నేతలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్‌పై విస్తృతంగా చర్చించారు. ఓటరు జాబితాల నుంచి నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందన్న నివేదికల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ఫీజు బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీసిన హైకోర్టు

- రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుకు గడువు చెప్పాలని ఆదేశం
- కోట్లాది రూపాయల బకాయిలతో కాలేజీల నిర్వహణ ఎలా సాధ్యమని ప్రశ్న
- ప్రభుత్వ నిధులు లేకుండా ప్రవేశాలు ఎలా కొనసాగుతాయని వ్యాఖ్య
- రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై ఇంజినీరింగ్ కాలేజీల పిటిషన్లు
- కేంద్ర-రాష్ట్ర వాటాల అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం
- నిర్దిష్ట కార్యాచరణతో హాజరు కావాలని ప్రభుత్వానికి సూచన



## రైతు వ్యతిరేక విధానాలకు ప్రజలే బుద్ధి చెబుతారు: కేటీఆర్

- రైతుభరోసా చెల్లింపులు ఎన్నికల రాజకీయాల కోసమేనని ఆరోపణ
- అధికారంలోకి రాగానే యూరియా యాప్‌ను రద్దు చేస్తామని ప్రకటన
- భారాస హయాంలో భారీగా పెట్టుబడి సాయం అందిందని వ్యాఖ్య
- వడ్ల బోనస్ పరిమితి, కొనుగోళ్ల వ్యవహారంపై ప్రభుత్వంపై విమర్శలు
- మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మరోసారి డిమాండ్
- సత్తుపల్లి సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

ఖమ్మం: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందని, రైతులపై కొత్త కొత్త నిబంధనలు రుద్దుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్‌ను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో

# తెలంగాణలో హిట్లర్ పాలన

## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- తెలంగాణలో హిట్లర్ తరహా పాలన సాగుతోందన్న హరీశ్ రావు
- ఖమ్మంలో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందని ఆరోపణ
- మంత్రి పొంగులేటి ల్యాండ్ గ్రాబర్‌గా మారారంటూ తీవ్ర విమర్శ
- రైతు ఆశీర్వాద సభను క్షమాపణ సభగా మార్చాలని డిమాండ్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ తరహా పాలన సాగిస్తోందని, ఖమ్మం జిల్లాలో పేదల ఇళ్లను కూల్చివేస్తూ దమనకాండకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదలకు




2లో

## రాయదుర్గం భూముల వివాదానికి ముగింపు..

# వెనక్కి తగ్గిన ఎస్‌బీఐ?

- పరిష్కారం దిశగా రాయదుర్గం భూవివాదం
- హైకోర్టు పిటిషన్ ఉపసంహరణకు ఎస్‌బీఐ సుముఖత?
- ప్రత్యామ్నాయ 2.5 ఎకరాల భూమికి అంగీకారం
- టీజీఐఐసీ, ఎస్‌బీఐ మధ్య మరో విడత చర్చలు
- ఎస్‌బీఐతో ప్రభుత్వ లావాదేవీల పునరుద్ధరణకు నిర్ణయం
- హైకోర్టు విచారణ అనంతరం అధికారిక ప్రకటనకు అవకాశం

# ఓటరు వివరాల సేకరణ నేటి నుంచి షురూ

- ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయనున్న బీఎల్‌ఓలు
- జూలై 24లోగా నింపిన ఫారాలను తిరిగి సమర్పించాలి
- అప్పుడే జూలై 31న ప్రచురించే ముసాయిదా జాబితాలో చోటు
- ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు/దరఖాస్తుల స్వీకరణ
- ఆన్‌లైన్‌లో సైతం ఎన్యూమరేషన్‌కు అవకాశం





## ఐటీ కారిడార్‌లో 1000 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా

- ఐటీ కారిడార్‌లో 1000 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో చెరువు కబ్జా యత్నం భగ్నం
- కబ్జాలపై ఉక్కుపాదం మోపిన హైడ్రా ఏజెన్సీ
- అక్రమ కట్టడాలు కూల్చివేసి ఫెన్సింగ్ ఏర్పాటు
- రెండేళ్లలో లక్ష కోట్లకు పైగా ఆస్తులను కాపాడిన హైడ్రా

హైదరాబాద్ : హైదరాబాద్ శివార్లలోని ఐటీ కారిడార్‌లో భారీ కబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) భగ్నం చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో దాదాపు

# హైదరాబాద్‌లో భారీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్.. ఆరుగురి అరెస్ట్

- ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.1.22 కోట్లు మోసం చేసిన ఆరుగురి అరెస్ట్
- వాట్సాప్ గ్రూప్‌లో చేర్చి, నకిలీ యాప్‌లతో హైదరాబాద్ వాసికి టోకరా
- నమ్మకం కోసం మొదట రూ.1.05 లక్షలు విత్‌డ్రాకు అనుమతి
- దేశవ్యాప్తంగా 26 కేసులతో సంబంధం ఉన్న బ్యాంక్ ఖాతా గుర్తింపు
- మ్యూల్ ఖాతాల ద్వారా సైబర్ నేరాల డబ్బును బదిలీ చేస్తున్న ముఠా

హైదరాబాద్ : ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరుతో భారీ మోసాలకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి ద్వారా ఓ వ్యక్తి రూ. 1.22 కోట్లు నష్టపోయారని పోలీసులు బుధవారం వెల్లడించారు. నిందితుల్లో ఐదుగురు మహారాష్ట్రకు చెందినవారు కాగా, ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఉన్నారు. ఈ అరెస్టులతో సైబర్ మోసాలకు సహకరించే ఆర్థిక నెట్‌వర్క్‌ను ఛేదించడంలో కీలక ముందడుగు పడిందని






## మాదక ద్రవ్యాలపై కన్నెర్ర

ఈ నెల 26న అమిత్‌షా అధ్యక్షతన నార్కో--కోఆర్డినేషన్ సమావేశం

హాజరు కానున్న 44 మంత్రిత్వ శాఖలు, అన్ని రాష్ట్రాల అధికారులు

# తాజ్‌పూర్‌లో ఘనంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పునః ప్రారంభ వేడుకలు

**16లక్షల స్వంత ఖర్చులతో పాఠశాలను పునరుద్ధరించి రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచిన- గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**

**జ్యోతి ప్రజ్వలన చేసి సాంకేతిక విభాగాలు ప్రారంభించిన- ఉన్నతాధికారు - ప్రజా ప్రతినిధులు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పునః ప్రారంభ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ వారి స్వంత ఖర్చులతో దాదాపు 16లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాల కు దీటుగా కంప్యూటర్ ల్యాబ్, ఎల్ ఈ డి డిజిటల్ క్లాస్ స్క్రీన్ లు, వైఫై సి సి కెమెరా లు అధునాతన టాయిలెట్లు, ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ లు,మొక్కలు నాటించడం, అందమైన గ్రీనరీ ఏర్పాటు, క్రీడా సామాగ్రి, తరగతి గదులలో విద్యా విజ్ఞాన చిత్రపటాలు, సమావేశ వేదిక ఏర్పాటు,నూతన నాణ్యమైన ఫర్నిచర్, విశాలమైన వంటగది రూపకల్పన,ఆటో సౌకర్యం, అదనపు వాలంటీర్ ను నియమించడం,తదితర ఎన్నో అత్యున్నత ప్రమాణాలతో పునరుద్ధరించి విద్యార్థుల సంఖ్య ఎంతో గణనీయంగా పెంచడం జరిగింది...వాటికి సంబంధించిన ప్రారంభోత్సవ వేడుక ను ఈ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ సీఈవో శోభారాణి, డీఈవో భిక్షపతి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ఎం ఈ ఓ రంగరాజన్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ~~~రాజ చైర్మన్ ఛ వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు, మహిళ లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ప్రింట్ ఛఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తా..

# క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలి!

### బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు కనిపిస్తుంది: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తాజ్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల పున: ప్రారంభం వేడుకలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మన గ్రామ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తా.! మీ విద్యకు నేను భరోసాగా ఉంటా.! విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన. నడవడిక. సమాజం పట్ల బాధ్యత. తల్లిదండ్రుల పట్ల గౌరవం. విద్య బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం,తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు కనిపిస్తుంది అన్నారు. విద్యార్థి జీవితం ఇక్కడే ప్రారంభం అవుతుందని మంచి చెడు ద్వారాలు కనిపిస్తాయని ఏ దారిలో వెళ్లాలో విద్యార్థులే నిర్ణయించుకోవాలని అన్నారు. మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని మరవద్దన్నారు. బాధ్యత గల విద్యార్థిగా చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# చందంపేటలో ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు

### ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు సస్పెండ్






చందంపేట జూన్ 24 వార్త మిర్రర్ :చందంపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనుల్లో అక్రమాలు జరిగినట్లు 15 విడత సామాజిక తనిఖీలో వెలుగులోకి రావడంతో ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ మేరకు టెక్నికల్ అసిస్టెంట్లు రామావత్ జవహర్ మరియు గోరటి కృష్ణయ్యలను సస్పెండ్ చేస్తూ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) ఉత్తర్వులు జారీ చేశారు. అధికారుల ప్రాథమిక విచారణ ప్రకారం, మూడు నెలల క్రితం నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీలో చందంపేట మండలంలోని గువ్వలగుట్ట గ్రామంలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పలు అవకతవకలు బయటపడ్డాయి. కూలీలు పని చేసినట్లు తప్పుడు మస్టర్ రోల్స్ నమోదు చేయడం, పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్స్ (ఎంబీలు)లో వాస్తవాలకు విరుద్ధంగా వివరాలు నమోదు చేయడం, చెల్లింపుల విషయంలో లోపాలు చోటుచేసుకోవడం వంటి అంశాలు గుర్తించినట్లు సమాచారం. ఈ అక్రమాలపై వచ్చిన నివేదికలను పరిశీలించిన జిల్లా అధికారులు బాధ్యులపై శాఖాపరమైన చర్యలు చేపట్టగా, ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లను విధుల నుంచి సస్పెండ్ చేశారు. అయితే, తప్పుడు లెక్కల ద్వారా ఎంత మేరకు నిధుల దుర్వినియోగం జరిగిందనే అంశంపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. విచారణ పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకతకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.



## సమితి సభ్యులు పాక సతీష్ యాదవ్- అరుణ 15వ వివాహ వార్షికోత్సవం వేడుకలో అనాధలకు సేవ

### కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ



వార్త మిర్రర్ తెలంగాణ బ్యూరో : కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు పాక సతీష్ యాదవ్- అరుణ ల 15వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ ఆదేశాలతో అనాధ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం వితరణ కార్యక్రమాలు సమితి సభ్యులు చేపట్టారు. అనాధ పాఠశాల విద్యార్థుల సమక్షంలో పాక సతీష్ యాదవ్- అరుణ ల తో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనాధ పాఠశాల విద్యార్థులు, కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు

# ఓటరు వివరాల సేకరణ నేటి నుంచి షురూ

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)--2026లో భాగంగా గురువారం నుంచి రాష్ట్రంలోని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం..జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటా తిరిగి ప్రతి ఓటరుకు ఒక జత ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయనున్నారు. ఫారంపై సంబంధిత ఓటరు పేరు, ఎపిక్‌కార్డు సంఖ్య, చిరునామా, ఫొటో, తదితర పాక్షిక వివరాలు ముద్రించి ఉండనున్నాయి. మిగిలిన వివరాలతో రెండు ప్రతులను పూరించాక వాటిపై బీఎల్ఓ సంతకం చేసి ఒక ప్రతిని ఓటరుకే రశీదుగా ఇచ్చి మరో ప్రతిని తనతో పాటు తీసుకెళ్తారు. ఈ విధంగా ఓటర్లు వివరాలు భర్తీ చేసి తమ సంతకం/వేలి ముద్రతో జూలై 24 లోగా బీఎల్ఓలకు తిరిగి అప్పగిస్తేనే జూలై 31న ప్రచురించే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు రానుంది.

**మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు..**

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, ప్రతి ఒక్క ఓటరుకు పంపిణీ చేసేందుకు జత ఎన్యూమరేషన్ ఫారాలను ఇప్పటికే ముద్రించి బీఎల్ఓలకు సరఫరా చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఆంగ్లంలో, మిగిలిన జిల్లాల్లో తెలుగులో ప్రచురించిన ఎన్యూమరేషన్ ఫారాన్ని ఓటర్లకు పంపిణీ చేయనున్నారు. ఓటరు స్థానికంగా అందుబాటులో లేకపోతే అతడి ఎన్యూమరేషన్ ఫారాన్ని కుటుంబ పెద్ద భర్తీ చేసి సంతకం పెట్టి బీఎల్ఓకు ఇవ్వవచ్చు. పోలింగ్ కేంద్రాల వారీగా సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31న ప్రచురిస్తారు. ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించడంలో విఫలమైన ఓటర్లను గైర్హాజరు/నివాసం మారడం/చనిపోయిన/డూప్లికేట్ ఓటర్లుగా పరిగణించి వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారు. ఇలా తొలగించిన ఓటర్ల జాబితాలను సైతం పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించి స్థానిక గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాల (ఫామ్--7)తో పాటు కొత్తగా ఓటర్లుగా నమోదు (ఫామ్--6), వివరాల దిద్దుబాటు/చిరునామా మార్పు (ఫామ్--8) కోసం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ముసాయిదా జాబితాలో పేరు రాకపోయినా లేదా అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన/నిండనున్న యువత ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 మధ్యకాలంలో ఈ దరఖాస్తులు, అభ్యంతరాలను పరిష్కరించడంతో పాటు మ్యాపింగ్ సరిపోలని అనుమానిత ఓటర్లకు ఈఆర్ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్)లు నోటీసులు జారీ చేసి నిర్దిష్ట తేదీలో విచారణకు పిలుస్తారు.

**11 పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలి**

రాష్ట్రంలోని 3.38 కోట్ల మంది ఓటర్లలో ఇప్పటివరకు 2.38 కోట్ల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తికాగా, మ్యాపింగ్ జరిగిన ఓటర్లలో 89.98 లక్షల మంది ఓటర్ల వివరాల్లో తేడాలున్నట్టు గుర్తించారు. వీరందరూ విచారణకు హాజరై ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని సమర్పించి తమ పుట్టిన తేదీ/నివాస ధ్రువీకరణ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ జాబితాలో 12వ ధ్రువీకరణ పత్రంగా ఆధార్‌ను ఈసీ చేర్చినా, పుట్టిన తేదీ/నివాస ధ్రువీకరణ కోసం పరిగణనలోకి తీసుకోరు. కేవలం గుర్తింపునకు ధ్రువీకరణగానే ఆధార్‌ను స్వీకరించనున్నారు. ఈసీ నిర్దేశించిన పత్రాల్లో ఏ ఒక్క పత్రం లేని ఓటర్లు వారికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఇతర ధ్రువీకరణ పత్రాలను సైతం సమర్పించవచ్చు. అయితే వాటి స్వీకరణ పూర్తిగా ఈఆర్వోల విచక్షణాధికారాలపై ఆధారపడి ఉంటుంది. అభ్యంత నిర్ణయాలకు అనుగుణంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసి అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు.

# నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్: నల్లగొండలో సిటీ బస్సు సేవలను రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. బుధవారం కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తొలుత 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు-ఎస్-ఎల్‌బీసీ మార్గంతో పాటు ధర్వేశిపురం నుండి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నల్లగొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీ వద్ద పెట్రోల్ పంపు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

# ‘ఎస్ఐఆర్’పై సీఎం రేవంత్ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే పది రోజుల పాటు నేతల పనితీరును పరిశీలిస్తామని, అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచడంలో సర్పంచ్‌లు కూడా చురుగ్గా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ అంశం చాలా సున్నితమైనదని, కొందరు నాయకులు దీన్ని తేలిగ్గా తీసుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా వారీగా నివేదికలు తనకు అందాయని, పార్టీకి నష్టం కలిగే పరిస్థితులను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు.ప్రతి నియోజకవర్గంలో మరిన్ని అవగాహన సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ బాధ్యతలను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. ముఖ్యంగా పేదల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓటు కోల్పోతే ఇతర ప్రభుత్వ పథకాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని అన్నారు.రాష్ట్రంలో ఎన్నికల సంఘం గురువారం నుంచి ఇంటింటి ఓటరు ధ్రువీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించనున్నారు.

# జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం..

ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా, తొలి విడత బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యుయలర్స్, మధుమూర్తి జ్యుయలర్స్, ఎమరాల్డ్ జ్యుయలర్స్ సంస్థలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అందజేశారు. ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న జియోమైసూర్ సంస్థ, ఇక్కడ వెలికితీసిన బంగారాన్ని రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని స్పష్టం చేసింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూరేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమానికి ముందు, మైనింగ్ ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేందుకు మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చే సిమ్యులేటర్ కేంద్రాన్ని సీఎం సందర్శించారు. అనంతరం, ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### - సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన
### గ్రామ సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 24
గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సర్పంచ్ జువ్వి నర్సింహ్మలు అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.15లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో అంచెలంచెలుగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ, సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతమన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, దశాబ్ద కాలంగా ఆగిపోయిన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేయడంతో పాటు నిర్విరామంగా రేషన్ కార్డుల ప్రక్రియ చేపట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ఇలా ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు



ఊదరి శ్రీనివాస్, సామిడి సంధ్య, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, నాయకులు బద్రి లింగయ్య, ఐతరాజు సత్తయ్య, రాచకొండ కృష్ణయ్య, సామిడి లింగారెడ్డి, ఊదరి లింగయ్య, రాచకొండ వెంకటేశం, ఊదరి స్వామి, గునుగంటి స్వామి, చెన్నోజు భూషణాచారి, బోనకుర్తి హరికృష్ణ, ఊదరి రవి, జంగం అంజయ్య, ఐతరాజు రవీందర్, బత్తుల సింహాచలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, కాలనీ వాసులు, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి వార్డు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పిఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్ , రాగం నాగేందర్ యాదవ్ , శ్రీ నార్నె శ్రీనివాస్ రావు , యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ , శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి సేవా ఇస్లావత్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, సీఓ పద్మ, సీఓ శ్రీకాంత్ తదితర అధికారులు, డ్వాక్రా సంఘ మహిళా సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ ఎచ్ జీ )మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమం మరియు సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హత కలిగిన మహిళకు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహ మండప నిర్మాణ శంకుస్థాపన పూజ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి చిన్నకొండూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహ మండప నిర్మాణ శంకుస్థాపన పూజా కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.నవగ్రహ మండప నిర్మాణ దాతలైన ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్త -- కళ్యాణి దంపతులు, కీర్తిశేషులు ఊర నరసింహ గుప్త గారి జ్ఞాపకార్థంగా ఈ పుణ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారి కుమార్తెలు శృతిక, కార్తిక విశేష పూజలు నిర్వహించి, వేదమంత్రోచ్చారణల మధ్య నవగ్రహ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో దేవాలయం మరింత అభివృద్ధి చెందుతుందని, నవగ్రహ మండప నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం కల్పించబడుతుందని పేర్కొన్నారు. దాత కుటుంబం చేసిన ఈ సేవ ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎరుకల రామదాసు గౌడ్, గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య,



ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణకు "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్"

### ఉప సర్పంచ్ హక్కుల కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- సుర్కంటి శ్రీధర్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ఈ ధర్నా కార్యక్రమం పూర్తిగా ఉపసర్పంచుల హక్కులు, అధికారాల పరిరక్షణ కోసమేనని తెలిపారు. ముఖ్యంగా ఉపసర్పంచులకు ఉన్న చెక్ పవర్ రద్దు అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉద్యమానికి ఎలాంటి రాజకీయ రంగు లేదని, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచుల హక్కులు, గౌరవం మరియు అధికారాల పరిరక్షణే ఈ ధర్నా ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కావున యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామానికి చెందిన ఉపసర్పంచులు తమ బాధ్యతగా భావించి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న --సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

### చిన్నారులను ఆశీర్వదించిన- బంధుమిత్రులు- సహస్ర వేదిక్ సేవా సమితి నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు మెంబర్ నెర్లకంటి లావణ్య – నాగరాజు సాగర్ దంపతుల కుమార్తె యశ్వంతరి, కుమారుడు గణేష్ సాగర్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి, బిజెపి నాయకులు వంగరి రఘుపతి, ఇంద్రసేనారెడ్డి,3 వ వార్డు సభ్యులు సింగం, సహస్ర వేదిక్ సేవా సమితి నాయకులు కల్లెట్ల అరుణ్ సాగర్, గిరి గౌడ్, శ్రవణ్, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందుగుల్ల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్ సూర పెల్లి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, మారగొని శంకర్ గౌడ్, చిలువేరు నరసింహ, గంట రాజు, గొల్లూరి వెంకటేష్, గొల్లూరి సత్యనారాయణ, కొంశెట్టి ప్రవీణ్, గవ్వల వెంకటేష్, గడ్డం యాదగిరి తదితరులు నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

వార్త మిర్రర్ సంస్థాన్ నారాయణపురం, ప్రతినిధి జూన్ 25 :- యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపూర్ మండలం రైతు వేదికలో తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమగ్ర ఓటరు సర్వే(సర్)పై రాజకీయ పార్టీల బీఎల్ఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి నివాస్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవల్ అధికారులకు, బూత్ లెవల్ ఏజెంట్ల కు బుధవారం నాడు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా మ్యాపింగ్, ప్రోజెనీ మ్యాపింగ్, ఇంటింటి సర్వే, అర్హులైన ఓటర్ల గుర్తింపు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన, వలస వెళ్లిన మరియు డూప్లికేట్ ఓటర్ల వివరాల పరిశీలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్రను వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఓటర్ల ముసాయిదా జాబితా తయారీలో మరియు మరణించిన వారు, వలస వెళ్లిన వారిని గుర్తించడంలోనూ అలాగే ఫారం 6, 7, 8 ఓటరు దరఖాస్తులను సేకరించడంలో బీఎల్ ఓలకు సహాయ సహకారాలు అందిస్తూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఏలు కీలక పాత్ర గురించి వివరించారు.ఓటరు జాబితా సవరణ,కొత్త ఓటర్ల నమోదు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియపై అధికారులు మార్గదర్శకాలు అందించి సందేహాలను నివృత్తి చేశారు.ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్ ఏ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జుబేర్,జిపి వెంకటేశం సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఏజెంట్ల తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో అరోరా యూనివర్సిటీలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు

### సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి- వి. మాధవి లత సివిల్ జడ్జి

### యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి- విష్ణుమూర్తి ఎక్సైజ్ సూపర్ సుపరిశీటెండెంట్

### మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్నే కాదు కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నడుతుంది- జిల్లా ఎస్పీ







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఅంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం (జూన్–26) సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణయాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, జిల్లా పోలీసు సూపరింటెం డెంట్ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి మార్గదర్శకత్వంలో, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం (26 జూన్ 2026) సందర్భంగా నేడు భువనగిరిలోని అరోరా యూనివర్సిటీలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: వి. మాధవి లత, కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ ( డి ఎల్ ఎస్ ఏ) యాదాద్రి భువనగిరిశ్రీ విష్ణుమూర్తి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్, యాదాద్రి భువనగిరిబి. రవీందర్, డీఎస్పీ, భువనగిరిఎన్. చంద్రబాబు, సీఐపీ, భువనగిరి రూరల్ సర్కిల్డా. ప్రీతి స్వరూప్, జిల్లా మానసిక ఆరోగ్య ప్రాజెక్టు అధికారి ఎస్. సాయి శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, భువనగిరి బి. వెంకటేష్, డిప్యూటీ ఎల్ఏడీసీ, భువనగిరిజె. భాస్కర్ రెడ్డి, ప్యానెల్ లాయర్, జిల్లా న్యాయ సేవా సంస్థడా. చంద్రశేఖర్, డైరెక్టర్, అరోరా యూనివర్సిటీహాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా:మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రేరణాత్మక గీతాల ప్రదర్శనడ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై లఘు చిత్రాల ప్రదర్శనమాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు"యువత మరియు ఇతరులు డ్రగ్స్‌కు ఎందుకు ఆకర్షితులవుతున్నారు? ఒత్తిడి, స్నేహితుల ప్రభావం, ఆసక్తి లేదా ఇతర కారణాల వల్లనా? ఈ సామాజిక దురాచారాన్ని ఎలా అధిగమించాలి?" అనే అంశంపై విద్యార్థులతో ఇంటరాక్టివ్ చర్చమాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంఈ సందర్భంగా ప్రసంగించిన అధికారులు మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశ భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెడుతుందని పేర్కొన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పొందారు. సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పి ఆర్ ఓ(యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ.)



## పల్లె సరళ శేఖర్ రెడ్డి కుటుంబాని పరామర్శించిన

### ---బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

వార్త మిర్రర్ సంస్థాన్ నారాయణపురం,
ప్రతినిధి జూన్ 25 :-ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలోని లింగవారి గూడానికి చెందిన చిట్యాల సత్తిరెడ్డి మరణించిన విషయాన్ని తెలుసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ. సి. పి . ఐ. యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు పల్లె సరళ శేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జా జుల శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి వారి ఆ కుటుంబం మనోధైర్యం కోల్పోకుండా ధైర్యా న్నిస్తూ మీ కుటుంబానికి ఎల్లవేళలా సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కోనాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించిన ఎంపిడివో

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 24 జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో నూతనంగా నియామకమైన ఎంపీడీవో నీరజ మండలం లోని కోనాపూర్ గ్రామపంచాయతీని బుధవారం రోజున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో నర్సరీ, ఇంద్రమ్మ ఇల్లు, స్కూలు, పల్లె ప్రకృతి వనం, శానిటేషన్ వర్క్స్, అంగన్వాడి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలన పరిశీలించడం జరిగింది. పరిశుభ్రత, పారిశుద్ధ్యం, వీధులు, డ్రైనేజీల శు భ్రతను, పల్లె ప్రగతి పనులను, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలను గ్రామ పంచాయతీ రికార్డుల్లో తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆకుల రమేష్, ఉపసర్పంచ్ కిష్టయ్య, వార్డ్ సభ్యులు, కార్యదర్శి నరేష్, గ్రామపంచాయతీ పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతం కోసం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి...

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**
**ఓడినా గెలచినా ప్రజల మధ్యే ఉండాలి.**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 24

ఎన్నికల్లో ఓడినా గెలిచినా నిత్యం ప్రజల మధ్యే ఉండాలని, ఆపద వచ్చినా సాపద వచ్చినా ఆదుకోవాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎంపికైన చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గస్థాయుల్లో కలిసికట్టుగా పనిచేస్తే సరైన ఫలితాలు వస్తాయన్నారు. 2018 ఎన్నికల్లో మొత్తం టీఆర్ఎస్ పార్టీ గెలిచిందని, మునుగోడులో మాత్రం కాంగ్రెస్‌పార్టీ గెలిచిందని గుర్తుచేశారు. ప్రతి నాయకుడు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, ఛైర్‌పర్సన్ మొగుదాల పావని రమేశ్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ పబ్బు రాజుగౌడ్, కౌన్సిలర్ కాసర్ల మంజుల, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నాయకులు బాలుమహేంద్ర, వెల్గ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# దళిత బహుజన ఐక్యత అత్యవసరం... మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు....బూర్గుల నాగేందర్ మాదిగ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 24... రిజర్వేషన్ల పరిరక్షణకు ఎస్సీ ఎస్టీ బీసీలు ఉద్యమించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఆ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో పాలకులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన రిజర్వేషన్ హక్కులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అనేక ఉద్యమాల ద్వారా సాధించుకున్నటు వంటి రిజర్వేషన్లను పరిరక్షించుకోవడానికి దేశవ్యాప్తంగా నేడు దళిత బహుజన ఐక్య ఉద్యమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దళిత బహుజన పై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మాదిగ హక్కుల కోసం పోరాటం మొదలై 32 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రకాశం జిల్లా ఈదుమూడిలో జులై 7న అమరులను స్మరించుకోవడం కోసం మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు తరలిరావాలని కోరారు. అగ్రవర్ణాల చేతుల్లో అత్యంత అమానుషంగా హత్యగావించబడ్డ కారంచేడు, చుండూరు, వేంపంట మృతవీరులను స్మరించుకొని వారి త్యాగాల స్ఫూర్తితో రిజర్వేషన్ల,రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జర్నలిస్ట్ ఫోరం జర్నలిస్టుల సమస్యల సాధన కోసం జరిగే పోరాటాలతో పాటు మాదిగఉపకుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహా దారులు సుంచు లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్, నాయకులు నలువాల మహారాయుడు, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ కమిటీ ఎంపిక



వార్త మిర్రర్ మందమర్రి, జూన్ 24:

కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి మండల కాంగ్రెస్ కమిటీని బుధవారం ప్రకటించారు. మండల కాంగ్రెస్ కమిటీకి సంబంధించిన పలు పదవులకు నాయకులను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్ ప్రతిపాదించారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్లుగా మాసు సంతోష్ కుమార్, కొండ గొర్ల సుమలత, జనరల్ సెక్రటరీలుగా ఓదెల సంపత్ రావు, ఆకుల అంజయ్య, మేడ రాజన్న, గజ్జె మహేందర్‌లను నియమించారు. స్పోక్స్ పర్సన్‌గా ఎగుడ రాయమల్లును ఎంపిక చేశారు. సెక్రటరీలుగా పెంచాల రాజలింగు, పైరాల శ్రీనివాస్, నర్సింగోల్ తిరుపతి, గొల్లపల్లి వెంకటేష్ గౌడ్, జరుకుల గోపాల్‌లను నియమించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జాడిశంకర్, సుంకరి నంబయ్య, కుంటాల పోచయ్య, రాచకొండ కమల మోహన్ రావు, అనగందుల శ్రీనివాస్, ఐతే పోచం, దినేని రమేష్, ఎస్లావత్ ప్రేమ్ సాగర్‌లకు బాధ్యతలు అప్పగించారు. మీడియా కమ్యూనికేషన్ ఇన్‌చార్జిగా కొండపర్తి సందీప్, సోషల్ మీడియా కమిటీ బాధ్యుడిగా దుర్గం రాజ్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్ మాట్లాడుతూ, నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రజలతో మరింత మమేకమై పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతిపాదన మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: సీఐ మన్మథ కుమార్






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 24 మాదకద్రవ్యాల మహమ్మారి వల్ల కలిగే నష్టాలపై అంగన్‌వాడీ టీచర్లు గ్రామస్థాయిలో ప్రజలకు, యువతకు అవగాహన కల్పించాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. సమాజంలో ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం అందరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఐసీడీఎస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# అనాజ్ పూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.

**..ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందేలా అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలి.**

**.........ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి .**





వార్త మిర్రర్: రంగారెడ్డి ప్రతినిధి జూన్24 :-అనాజ్ పూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం సుమారు 50 లక్షల హెచ్ఎండిఏ నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ....అనాజ్ పూర్ గ్రామానికి ఇప్పటికే నియోజికవర్గం లోనే ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని..త్వరలో ఇల్లు లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు....గ్రామం మధ్యలో ఇబ్బందిగా ఉన్న మురుగు నీరు కాలువ సమస్య గురుంచి గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎంపీడీఓ ని పిలిపించి వివరణ కోరగా ఇరిగేషన్ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..త్వరలో మరిన్ని పథకాలను...నిధులను ఆనాజ్ పూర్ గ్రామానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి...గ్రామ సర్పంచ్ రాచపాక నవనీత మహేష్...గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి...గ్రామ పంచాయతీ సభ్యులు కావలి వెంకటేష్...గువ్వల భరత్.ఏర్పుల సంధ్య బాలరాజ్...గుజ్జ రాంరెడ్డి.. ఇంజమూరి కవిత మహేందర్..చిలుక యాదిరెడ్డి...ఏర్కలి బాలకృష్ణ గౌడ్...ఎల్కపల్లి సింధు మహేష్.. రాగని అరవింద్ తో పాటు పంచాయితీ రాజ్ డి ఈ ఇంద్రసేన రెడ్డి..ఎంపీడీఓ స్రవంతి..ఎ ఈ సూర్యతేజ...గ్రామ కార్యదర్శి సూరిబాబు అనాజ్ పూర్ గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రేస్ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన..సామిడి గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్24 :- కిచన్నగారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న ఇందిరమ్మ చీరలను టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డ మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి కాట్నే పద్మ, రవీందర్ రెడ్డి, మట్ట సత్యనారాయణ, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శీతలా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి 216000 విరాళం అందజేసిన యేల్మేటీ అమరేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

జూన్24 :- మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లోని శ్రీ శీతలా బొడ్రాయి ( నాభి శిల) ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి 216000/- రెండు లక్షల 16 వేల రూపాయల విరాళాన్ని బాలాపూర్ బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు అయిన కళ్లెం ఎల్లారెడ్డి , వంగేటి లక్ష్మారెడ్డి గుండోజు రఘునందన చారి సమరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు అందజేయడం జరిగింది



# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**...నవారు మల్లారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

జూన్24 :- తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటూ వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి అన్నారు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘం అక్కా చెల్లెళ్లకు రేవంతన్న కానుక పేరుతో మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్ గూడ పరిధి వైఎస్ఆర్ నగర్,రాజీవ్ గృహకల్ప కాలనీ లకి సంబంధించి స్థానికంగా ఉన్న డ్వాక్రా భవనంలో అక్కా చెల్లెళ్ళ కు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రభాకర్ రెడ్డి,రామిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏటీఏ అంతర్జాతీయ సదస్సుకు మోతే శోభన్ రెడ్డి, శ్రీలత శోభన్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 24 : అమెరికాలోని ప్రముఖ తెలుగు సంస్థ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ) నిర్వహించనున్న 19వ ద్వైవార్షిక ఏటీఏ కాన్ఫరెన్స్ ఌ యూత్ కన్వెన్షన్--2026కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం అందింది.అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరంలోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు మూడు రోజులపాటు ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏటీఏ అధ్యక్షుడు జయంత్ చల్లా, కన్వీనర్ శ్రీధర్ బనాలా సంయుక్తంగా పంపిన ఆహ్వాన పత్రంలో మోతే శోభన్ రెడ్డిని ప్రత్యేక స్పీకర్‌గా పాల్గొనాల్సిందిగా కోరారు. 1990లో స్థాపితమైన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ) అమెరికాలోని తెలుగు మూలాల భారతీయ అమెరికన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్య, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాల ప్రోత్సాహానికి సంస్థ విశేష కృషి చేస్తోంది. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే ఈ మహాసభలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, యువ నాయకులు, సామాజిక సేవకులు పాల్గొంటారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యువత నాయకత్వ శిక్షణ, విద్యా-వ్యాపార సదస్సులు, ఉపాధి అవకాశాల మేళాలు, సామాజిక సేవా కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. తెలంగాణ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో మోతే శోభన్ రెడ్డి, శ్రీలత శోభన్ రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించి ఈ ఆహ్వానం అందించడం విశేషమని పలువురు అభిప్రాయపడ్డారు. వారి పాల్గొనడం ద్వారా తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాల గురించి అంతర్జాతీయ వేదికపై చర్చించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ఆహ్వానం తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా అమెరికాలోని తెలుగు సమాజానికి గర్వకారణమని సామాజిక, రాజకీయ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.